క్లుప్తంగా

మున్సిపల్ కార్మికులను రెగ్యులర్ చేయాలి



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం

నంద్యాల(న్యూటౌన్): మున్సిపల్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం కోరారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో భాస్కరాచారి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని కోరారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, నగర పంచాయతీ కార్మికుడు కొప్పెర సుబ్బరాయుడు, రాజశేఖర్, రాజేష్, నాగరాజు, రంగడు, శేఖర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

నంద్యాల(న్యూటౌన్): జీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల బకాయిలను చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు డిమాండ్ చేశారు. జీవోనెం.117ను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ ఈనెల 29న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి ధర్నా కార్యక్రమానికి సంబంధించి శుక్రవారం స్థానిక కార్యాలయంలో వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. సమావేశంలో మాధవస్వామి, నగరి శ్రీనివాసులు, స్వామినాథం, వెంకటరాముడు, పుల్లయ్య, మునిస్వామి, బత్తుల రవికుమార్, గోపాలరావు, రవి, వెంకటేశ్వర్లు, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

అహోబిలేశుడి సేవలో..

ఆళ్లగడ్డ: అహోబిలం లక్ష్మీనరసింహస్వామిని శుక్రవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ ఐ.వై.ఆర్ కృష్ణరావు, ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖ చీఫ్ ఇంజినీర్ సత్యనారాయణమూర్తి, చాలెంజెస్ ఇంజినీర్ మల్రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఈశ్వరయ్యలు శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎగువ, దిగువ అహోబిలం క్షేత్రాల్లోని స్వామి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆలయ మర్యాదల్లో భాగంగా అర్చకులు స్వామి తీర్థప్రసాదాలతో ఆశీర్వచనాలు అందజేశారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్

నంద్యాల: జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలను నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ మనజీర్ జిలానీ శామూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డితో కలిసి మత్తు పదార్థాల నియంత్రణపై జిల్లా కోఆర్డినేషన్ కమిటీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకుంటూ చేపట్టాల్సిన అవగాహన కార్యక్రమాలపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన కమిటీలు అత్యంత చురుకుగా పని చేయాలన్నారు. వ్యవసాయ శాఖ, అటవీ శాఖ, విద్యాశాఖ, ఆరోగ్య శాఖలు మత్తు పదార్థాల నియంత్రణకు చేపట్టిన అంశాలపై పూర్తిస్థాయి దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లోని కళాశాల విద్యార్థుల్లో మాదకద్రవ్యాల వినియోగంపై జరిగే అనర్థాల గురించి సంపూర్ణ అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లోని వ్యవసాయ భూముల్లో అంతర్ పంటగా వేస్తున్న గంజాయి ఉత్పత్తులను అన్వేషించి సంబంధిత సమాచారాన్ని పోలీసులకు చేరవేయాలన్నారు.

సాగు నీటిని వృథా చేయొద్దు

ఉయ్యాలవాడ: ఎస్సార్బీసీ ఆయకట్టు రైతులు సాగు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని ఎస్ఈ సుబ్బరాయుడు సూచించారు. శుక్రవారం ఆయన పేరుసోముల 12వ బ్లాక్, ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరు వరకు వున్న ఎస్సార్బీసీ 16వ బ్లాక్ కాలువల ద్వారా ప్రవహిస్తున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలువలకు అవుకు రిజర్వాయర్ నుంచి ఈ నెల ఆఖరు వరకు సాగు నీరందిస్తామన్నారు. కాలువకు గండ్లు కొట్టడం, అడ్డుకట్ట వేయడం వంటి చర్యలకు రైతులు పాల్పడకూడదన్నారు. దిగువ వున్న ఆయకట్టుకు నీరందేలా రైతులు సహకరించాలని కోరారు. ఆయన వెంట డీఈ క్రిష్టారెడ్డి ఉన్నారు.

అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోండి

నంద్యాల టౌన్: వైద్య విధాన పరిషత్‌లో విధులు నిర్వహిస్తూ మృతి చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వైద్య విధాన పరిషత్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తుల ఉమ్మడి జిల్లా ప్రెసిడెంట్ గిరి శివశంకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. గురువారం సర్వజన ఆసుపత్రిలో ఎంఎన్ఓగా విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి రమేష్ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన అనంతరం శివశంకర్‌రెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన అవుట్ సోర్సింగ్ ఉద్యోగి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించాలన్నారు.



ఆళ్లగడ్డ: శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు సకల విద్యా ప్రదాత శ్రీ సరస్వతి దేవి అలంకరణలో భక్తులను కనువిందు చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం మూలమూర్తి వాసవీ అమ్మవారికి విశేష పూజల అనంతరం మూల నక్షత్రం పురష్కరించుకుని చదువుల తల్లి సరస్వతి మాతగా అలంకరించి కొలువుంచి భక్తులను దర్శన భాగ్యం కల్పించారు.

చాగలమర్రి: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ముత్యాలపాడు గ్రామంలో అమ్మవారు శ్రీసరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు బనగానపల్లె రవికుమార్ ఆధ్వర్యంలో బిందే సేవ నిర్వహించారు. పూజల్లో ఆర్యవైశ్య సంఘం నాయకులు నరసింహారావు, జనార్దనరావు, కృష్ణమూర్తి, బాలకృష్ణ, మద్దిలేటయ్య, మాధవ నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు.



రుద్రవరం: దసరా ఉత్సవాల్లో భాగంగా స్థానిక కన్యకా పరమేశ్వరీ ఆలయంలో శుక్రవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిఇచ్చారు. ఆలయ మండపంలో కొలువు దీర్చిన అమ్మవారికి ఆర్యవైశ్య సంఘం సభ్యులు అధిక సంఖ్యలో తరలి వచ్చి విశేష పూజలు చేశారు.

దొర్నిపాడు: నవరాత్రుల్లో భాగంగా కన్యకాపరమేశ్వరి అమ్మవారు శుక్రవారం భక్తులకు శ్రీసరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. చదువుల తల్లీ దీవించాలంటూ విద్యార్థులు పుస్తకాలను అమ్మవారి చెంత పెట్టి ప్రత్యేక పూజలు చేశారు.

ఉయ్యాలవాడ: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆరవ రోజు చౌడేశ్వరి దేవి సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో మహిళలతో పాటు, విద్యార్థినిలు పాల్గొని చదువుల తల్లికి పూజలు చేశారు.



రుద్రవరంలో..

చదువుల తల్లీ దీవించమ్మా



నంద్యాల బాలాజీ కల్యాణ మండపంలో సరస్వతిదేవి అలంకరణ

నంద్యాల(వ్యవసాయం): దేవీ శరన్నవరాత్రులు నంద్యాల పట్టణంలో కనుల పండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శుక్రవారం పలు దేవాలయాల్లో ఉదయం గణపతిపూజలు, పుణ్యాహవాచనం, నవగ్రహ పూజలు, రాహుః కాల పూజలు, కంకణ ధారణలు, స్వామి, అమ్మవార్లకు విశేష పూజలు, పూలంగిసేవ కార్యక్రమాలు, లలితా సహస్రనామాలు, వేదపారాయణాలు, హోమాలు, గోపూజలు నిర్వహించి సాయంత్రం ప్రదోష కాల పూజలు నిర్వహించి ప్రత్యేక మండపాల్లో శ్రీ సరస్వతిదేవి అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ రమాసమేత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో అన్నపూర్ణాదేవిని శ్రీ సరస్వతిదేవి అలంకారంలో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. పట్టణంలోని శ్రీకాళికాంబదేవస్థానంలో శ్రీకాళికాంబదేవికి ఉదయమే పంచామృతాభిషేకాలు, విశేష పూజలు నిర్వహించి అమ్మవారిని వెండి ఆభరణం అలంకారంలో అలంకరించారు. మహా మంగళ హారతులు, రాహుఃకాల పూజలు నిర్వహించారు. సాయంత్రం ప్రత్యేక మండపాల్లో అమ్మవారిని శ్రీ సరస్వతిదేవి, శ్రీ స్కందమాతదేవి, శ్రీ మహాలక్ష్మీదేవి, అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

- స్థానిక బాలాజీ కాంప్లెక్స్‌లోని శ్రీకొట్టే సుబ్బమ్మ కల్యాణ మండపంలో అమ్మవారిని సరస్వతిదేవి అలంకారంలో రూ.5లక్షల కరెన్సీ నోట్లతో అంకరించారు.
- బ్రహ్మనందీశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవిని శ్రీ సరస్వతిదేవి, శ్రీలక్ష్మీ దేవిగా అలంకరించారు. అనంతరం శ్రీకామేశ్వరిదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవం నిర్వహించారు.
- స్థానిక మెయిన్‌బజార్‌లోని అమ్మవారిశాలలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిని సరస్వతిదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- స్థానిక సంజీవనగర్ రామాలయంలో శ్రీభగవత్ సేవా సమాజ్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామికి ఉదయం సుప్రభాతసేవలు, పంచామృతాభిషేకాలు, ఉత్సవ మూర్తులకు తిరుమంజన సేవలు నిర్వహించారు. శివాలయంలోని కాశీవిశ్వనాథునికి, కాశీవిశాలాక్షికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. మహామంగళ హారతులు నిర్వహించి కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం అమ్మవారిని ప్రత్యేక మండపంలో శ్రీ సరస్వతిదేవి, శ్రీ కాశీవిశాలాక్షిదేవిని అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు.
- స్థానిక తెలుగుపేటలోని శ్రీమద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అమ్మవారు స్కందమాత దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

దుర్గాదేవి విగ్రహాలకు ప్రత్యేక పూజలు..

- బాల్కొండ హాల్ వీధిలో దుర్గాదేవి విగ్రహాన్ని భక్తులు ఏర్పాటు చేసి ఉదయం, సాయంత్రం సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- బొమ్మలసత్రం షిర్డిసాయి దేవాలయంలో అమ్మవారి విగ్రహానికి శ్రీ సరస్వతిదేవి అలంకారంలో అలంకరించి పూజలు చేశారు.



చదువుల తల్లిగా కాళికాంబదేవి



షిర్డిసాయిబాబా ఆలయంలో



బ్రహ్మనందీశ్వరస్వామి దేవాలయంలో సరస్వతి దేవి, లక్ష్మీదేవి అలంకారంలో శ్రీకామేశ్వరి దేవి





శ్రీ సరస్వతిదేవి అలంకారంలో శ్రీవాసవీ మాత



శ్రీకాళికాంబ దేవస్థానంలో అలరించిన భరత నాట్యం



సంజీవనగర్ రామాలయంలో సరస్వతిదేవి అలంకారంలో కాశీ విశాలాక్షి

మద్దిలేటి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో..

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



సిమెంట్ రోడ్డును ప్రారంభిస్తున్న సలహాదారుడు గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే బిజేంద్రానాథ్‌రెడ్డి

శిరివెళ్ల: గ్రామాల అభివృద్ధే తమ ధ్యేయమని రాష్ట్ర జలవనరుల ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకరెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రానాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వీరారెడ్డిపల్లెలో రూ. 20 లక్షలతో నిర్మించిన అంతర్గత సిమెంట్ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రెండు కళ్లలా చూస్తుందన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కింద ప్రతి సచివాలయ పరిధిలో సిమెంట్ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. వీరారెడ్డిపల్లె ఆదర్శ గ్రామ పంచాయతీగా గుర్తింపు పొందిందన్నారు. ఇప్పటికే 98 శాతం సిమెంట్ రోడ్లు, పారిశుద్ధ్యంలో ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రతి ఇంటింటికి తాగు నీరు అందించాలన్న ధ్యేయంలో గ్రామానికి వాటర్ ట్యాంక్ నిర్మాణంకు రూ. 51 లక్షలు నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైఎస్ చైర్మన్ దిల్షాద్‌బేగం, జిల్లా పంచాయతీ సర్పంచు సంఘం అధ్యక్షురాలు మందాల రాధిక, సర్పంచు శివారెడ్డి, ఉప సర్పంచు వినోద్‌కుమార్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు బీ. అబ్దుల్ సలాం, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఇందూరి ప్రతాపరెడ్డి, కోటపాడు, కామినేనిపల్లె, యర్రగుంట్ల సర్పంచులు ఉశేనిబీ, చిన్న నరసింహ్మారెడ్డి, సుభహాన్, పీఆర్‌డీఈ నరసింహ్మలు, ఏఈ రవికుమార్, ఇంచార్జీ ఎంపీడీఓ నాగేంద్ర, ఆర్యవైశ్య సంఘం మండల నాయకుడు వంకదార సుబ్బసత్యనారాయణ శ్రేష్ఠి, నాయకులు సత్తార్ ప్రతానరెడ్డి, నరసింహ్మారెడ్డి, ఉశేన్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో బీపీ పరీక్షించుకుంటున్న జలవనరుల సలహా దారుడు

ఆరోగ్య సురక్ష జగనన్న మానస పుత్రిక

ఆరోగ్య సురక్ష జగనన్న మానస పుత్రిక అని రాష్ట్ర జలవనరుల శాఖ ప్రభుత్వ సలహాదారుడు గంగుల ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం వీరారెడ్డిపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించారు. శిబిరంలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను, అంగన్‌వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మక, ప్రజారంజక పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుండం విశేషమన్నారు. దేశం ఏపీ వైపు చూస్తుందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆయా వ్యాధుల స్పెషలిస్టులను గ్రామాలకు పంపుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రానాథ్‌రెడ్డి, స్టేట్ హిస్టరీ అకాడమీ డైరెక్టర్ హాఫీజ్, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇందూరి ప్రతాపరెడ్డి, సర్పంచులు శివారెడ్డి, దూదేకుల ఉశేనిబీ, మేర్వ చిన్న నరసింహ్మారెడ్డి, ఉప సర్పంచు నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పేదలకు వరం



చాగలమర్రిలో రక్త పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

చాగలమర్రి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిరుపేద ప్రజలకు వరమని చాగలమర్రి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ అన్నారు. శుక్రవారం చాగలమర్రి సచివాలయం-5 పరిధిలోని 17, 18, 19, 20 వార్డుల ప్రజల సౌకర్యార్థం స్థానిక పాఠశాలలో ఈఓపీఆర్‌డీ సుదర్శనరావు, ఎంపీడీఓ మహబూబ్ దౌలాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో వైద్యులు సుజాత, రెడ్డి కిషోర్, ఇమ్రాన్, తస్లీమా సుల్తానా, కంటి వైద్య సహాయకురాలు సౌజన్య వైద్య సేవలు అందించారు. ఈ శిబిరంలో సుమారు 406 మంది ఓపీ నమోదు చేసుకోగా వారిలో 224 మంది మహిళలు, 182 మంది పురుషులు వైద్య సేవలు పొందారు. వీరిలో ఐదుగురిని కంటి శుక్లాల శస్త్ర చికిత్సకు సిఫారసు చేశామని, సుమారు 184 మందికి రక్త పరీక్షలు నిర్వహించారని టీం-1 వైద్యులు డాక్టర్ షేక్ ఇమ్రాన్ తెలిపారు. అలాగే మెరుగైన వైద్య సేవల కోసం 11 మందిని ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులకు సిఫారసు చేశామన్నారు. అంతేకాకుండా సుమారు 15 మందికి కంటి అద్దాలను పంపిణీ చేశామన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభద్రమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సీహెచ్ఓ భాగ్యలక్ష్మీ, ఫార్మసిస్ట్ రాజేష్, 104 సిబ్బంది, వైద్యారోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

నంద్యాల టౌన్: పట్టణంలో ఎన్‌జీఓ కాలనీ, హరిజనవాడ పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో జగన్ అన్న సురక్ష వైద్య శిబిరాలు నిర్వహించారు. హరిజనవాడ వైద్య శిబిరంలో 43 మందికి వైద్యం అందజేశామని ఆరుగురిని చికిత్స కోసం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రెఫర్ చేసామని వైద్యాధికారి సభా బేగం తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటింటి సర్వేలను పకడ్బందీగా నిర్వహించి అనారోగ్యంతో బాధపడుతున్న వారిని గుర్తించి సేవలందించడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఎక్కువగా మధుమేహం రక్తపోటు ఉన్న రోగులు వస్తున్నారని వారికి నాణ్యమైన వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు అందజేస్తున్నామన్నారు.

పేదలు బాగుపడితే ప్రతిపక్షాలు ఓర్వలేవు

- పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు
- టీడీపీ, జనసేన నాయకుల ఆరోపణలు నిరాధారం
- 'గడపగడపకు మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యే శిల్పా రవి



సంక్షేమ పథకాల గురించి మహిళకు వివరిస్తున్న ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రాకిశోర్‌రెడ్డి

నంద్యాల(అర్బన్): పేదలు బాగుపడితే ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి విమర్శించారు. నంద్యాల మండలంలోని చాబోలు గ్రామంలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యే నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఏవైనా సమస్యలు ఉన్నా అర్హులై ఉండి ఎవరికైనా పథకాలు అందకపోయినా వెంటనే సచివాలయాల సిబ్బందిని సంప్రదించాలన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలనే సదుద్దేశంతోనే అందరికీ మేలు జరిగేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. అర్హతే ప్రామాణికంగా కుల, మత రాజకీయ పార్టీలకు అతీతంగా పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. ఓ వైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం జరుగుతుంటే ఓర్వలేని టీడీపీ, జనసేన పార్టీలు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ఒక్క చాబోలు గ్రామంలోనే రూ.4కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. వచ్చే ఎన్నికల్లోనూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరో సారి సీఎం జగనన్నను ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ మహేశ్వరరెడ్డి, ఎంపీడీఓ సుగుణశ్రీ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ మౌనిక, ఎంపీటీసీ చెన్నయ్య, ఉప సర్పంచ్ హుసేన్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నాగనందిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, మదార్‌సా, తిమోతి, బాలహుసేన్, పాల మాబు, విశాల్‌రెడ్డి, మధుగోపాల్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మహేష్, శివనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలోనే సంతృప్తి

నంద్యాల (సిటీ): ప్రజా సేవలోనే సంతృప్తి ఉందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్ రెడ్డి అన్నారు. శుక్రవారం 23వ వార్డులో కౌన్సిలర్ రాజ్యలక్ష్మి, వార్డు ఇన్‌చార్జ్ పార్దుడుల ఆధ్వర్యంలో శిల్పా సేవాసమితి అందిస్తున్న 35వ ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ శిల్పాసేవా సమితి గత కొన్ని సంవత్సరాలుగా ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందిస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నిసా, వైఎస్సార్‌సీపీ నాయకులు సోమశేఖర్ రెడ్డి, సాయిరాంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

బాల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపిక

నంద్యాల(న్యూటౌన్): చిత్తూరు జిల్లా నగరిలో ఈనెల 22, 23 తేదీల్లో జరిగే 8వ ఆంధ్రప్రదేశ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ చాపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే జిల్లా జట్లను శుక్రవారం ఎంపిక చేశారు. కర్నూలు జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ చిన్నప రెడ్డి, కార్యదర్శి బాబు జట్ల వివరాలను వెల్లడించారు. క్రీడాకారులకు బేకర్స్ పార్కు నంద్యాల అధినేత మనోహర్‌రెడ్డి టీషర్టులను అందజేశారు. కార్యక్రమంలో శివకుమార్ రెడ్డి ప్రెస్టేజ్ కంపెనీ ఎండీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సురేష్ బాబు పాల్గొన్నారు.

బాలుర జట్టు: ఎస్.హుసేన్ బాషా (వెలుగోడు), ధనుంజయ, జి.ఆరిఫ్ బాషా (పి.కోటకొండ), కె.మధుసూదన్, పి.గురుతేజ, లక్ష్మి(అహోబిలం), సంతోష్ (శ్రీశైలం), పూర్ణ తేజశ్వర్‌రెడ్డి (మాయలూరు), నరేంద్ర నాయుడు (గోనెగండ్ల), వై.జతిన్ (నంద్యాల)

బాలికల జట్టు: ప్రియాంక (నంద్యాల), వై.రాజ్యలక్ష్మి (శ్రీశైలం), కె.హేమబిందు (ఆళ్లగడ్డ), శ్రావణ సంధ్య, పూజిత (కటార్ కొండ), తన్మయి, సాయి చరిత (నంద్యాల), దివ్యశ్రీ, చంద్రిక, దస్తగిరిమ్మ (పేరుసోముల).

భూ సర్వేపై రైతులకు సమాచారం ఇవ్వాలి

మండల మీట్‌లో ఎంపీపీ ప్రభాకర్



మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాసులు

నంద్యాల(అర్బన్): జగనన్న శాశ్వత భూ హక్కు-భూరక్షలో భాగంగా పొలాల్లో హద్దు రాళ్ల ఏర్పాటును సర్వేయర్లు సంబంధిత రైతులకు తెలపాలని ఎంపీపీ ప్రభాకర్ తెలిపారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో రైతులకు తెలియకుండా హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తుండటంతో సమస్యలు తలెత్తుతున్నాయని, అధికారులు మరో మారు ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ప్రభాకర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ హద్దు రాళ్ల ఏర్పాటులో అనుభవంలో ఉన్న రైతులకు తెలుపుతున్నామన్నారు. పొలం యజమానికి తెలియకుండా హద్దు రాళ్లను ఏర్పాటు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని, సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ సూచించారు. సమావేశంలో మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు మాట్లాడుతూ రబీ కింద మండలానికి 350 క్వింటాళ్ల శనగలు మంజూరు కాగా ఇప్పటి వరకు 140 క్వింటాళ్లను పంపిణీ చేశామన్నారు. ఆర్‌బీకేల ద్వారా ఇప్పటి వరకు రైతులకు 1200 టన్నుల ఎరువులను అందజేశామని చెప్పారు. మండల విద్యాధికారి బ్రహ్మంనాయక్ మాట్లాడుతూ గ్రేస్ ఎన్‌రోల్‌మెంట్ రేసియో ప్రకారం 5-18 ఏళ్ల లోపు వారికి వయస్సు తగ్గ చదువును నేర్పేందుకు పాఠశాలలో చేర్చుకుంటున్నామన్నారు. 5వ తరగతి పాస్ అయిన వారు అపాస్ కింద ఓపెన్ టెస్ట్ రాయవచ్చన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీలు పుష్పలత, రంగారావు, చాపిరేవుల పీహెచ్‌సీ వైద్యురాలు ఉదయసంధ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆరోగ్య సురక్ష శిబిరాల విరాలు

ఉయ్యాలవాడ: తుడుమలదిన్నె సచివాలయంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమా మహేశ్వరరావు తెలిపారు.

నేడు ఆర్.నాగులవరంలో

రుద్రవరం: ఆర్.నాగులవరంలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిస్తామని రుద్రవరం పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రసాదు తెలిపారు.

నంద్యాలలో వజ్రాభరణ ప్రదర్శన శాల



వజ్రాభరణ ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవి

నంద్యాల(వ్యవసాయం): నంద్యాల పట్టణంలోని అన్సర్ జ్యువెలర్స్ వారి ఆధ్వర్యంలో స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాల్‌లో వజ్రా భరణల ప్రదర్శనను ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిశోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్ద పెద్ద పట్టణాలకు వెళ్లకుండా నంద్యాల పట్టణానికి అన్సర్ జ్యువెలర్స్ వారు వివిధ రకాల వజ్రా భరణాలను తీసుకు రావడం సంతోషదాయకమన్నారు. అన్సర్స్ జ్యువెలర్స్ అధినేత అన్సర్ అమీర్ మాట్లాడుతూ కిస్న డైమాండ్ వారి అనుబంధంతో రకరకాల వజ్రాభరణాలను ఈనెల 23వ తేదీ వరకు అందుబాటులో ఉంటాయన్నారు. రూ.50 వేల నుంచి రూ.1.50 కోట్ల వరకు సరికొత్త డిజైన్లలో 90శాతం బైచాక్, 95శాతం ఎక్స్ఛేంజ్ ఆఫర్లతో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. రూ.లక్షపై కొన్న వారికి వివిధ రకాల బహుమతులు అందజేస్తున్నారు. ఈ అవకాశాన్ని పట్టణవాసులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.